***RELEASED FROM***
***CPI(M) State Office***
H.No. 27-28-12, Yamalavari Street,
Governor Pet, Vijayawada -2
PH 0866 - 2577202, Fax : 0866-2577203.
E-mail: cpimap@gmail.com

# వామపక్ష పార్టీలు

ప్రచురణార్థం/ ప్రసారార్థం :

విజయవాడ,
**తేది : 24 జూలై, 2020.**

## కరోనా వైద్య సౌకర్యాలు మెరుగు పర్చాలని
## జూలై 27న వామపక్షాల నిరసన

రాష్ట్రంలో కరోనా కేసులు రోజు రోజుకు పెరుగుతున్న నేపథ్యంలో రాష్ట్ర ప్రభుత్వం వైద్య సౌకర్యాలను వెలుగుపర్చాలని కోరుతూ ఈ నెల 27వ తేదీన రాష్ట్రవ్యాపితంగా నిరసన కార్యక్రమాలు చేయాలని 10 వామపక్ష పార్టీలు ప్రజలకు విజ్ఞప్తి చేస్తున్నాయి.

రాష్ట్రంలో 70 వేలకుపైగా కేసులు పెరిగాయి. రోజుకు 8 వేల కేసులు పైబడి నమోదవుతున్న నేపథ్యంలో ప్రజలు తీవ్ర ఆందోళనకు గురవుతున్నారు. ప్రస్తుతం ఉన్న వైద్య సౌకర్యాలు అందక రోగులు నిస్సహాయులుగా ఉ ండిపోతున్నారు. పేషెంట్లను ఆసుపత్రికి తరలించడంలో తీవ్ర జాప్యం జరుగుతోంది. ఇది మరింత మంది ప్రజలకు వ్యాధి సోకడానికి కారణమవుతున్నది. ఆసుపత్రుల్లోనూ, క్వారంటైన్ కేంద్రాల్లోనూ రోగులకు సరైన ఆహారం అందడం లేదన్న వార్తలు వస్తున్నాయి. లక్షణాలున్న వారికి పరీక్షలు చేస్తున్నా ఫలితాలలో జరుగుతున్న జాప్యం కూడా రాష్ట్రంలో కొత్త కేసులు పెరగడానికి కారణమవుతున్నది. ఈ నేపథ్యంలో ప్రభుత్వం పెరుగుతున్న కేసుల దృష్ట్యా అవసరమైన చర్యలు చేపట్టాలని, డాక్టర్లు, ఇతర వైద్య సిబ్బందిని అందుబాటులోకి తీసుకురావాలని డిమాండ్ చేస్తున్నాము. వైద్య సిబ్బందికి అవసరమైన రక్షణ పరికరాలు అందించాలి. పరీక్షా ఫలితాల్లో జాప్యాన్ని నివారించి, పాజిటీవ్ వచ్చినవారికి తక్షణం వైద్య సేవలు అందించేలా చర్యలు తీసుకోవాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరుతున్నాం.

పై డిమాండ్లపై 10 వామపక్ష పార్టీలు ఈ నెల 27న ఉదయం 10 గంటల నుండి అరగంట పాటు రాష్ట్ర వ్యాపితంగా నిరసన కార్యక్రమం చేయాలని నిర్ణయించాయి. ఈ కార్యక్రమం జయప్రదం చేయాలని ప్రజానీకానికి విజ్ఞప్తి చేస్తున్నాయి.

| | | |
|---|---|---|
| Ramakrishna | | సం/- |
| (కె.రామకృష్ణ) | (పెనుమల్లి మధు) | (వై.సాంబశివరావు) |
| సిపిఐ | సిపిఐ(యం) | సిపిఐ(యంఎల్) న్యూడెమోక్రసీ |
| J. Kishore Babu | | సం/- |
| (జాస్తి కిషోర్‌బాబు) | (కాటం నాగభూషణం) | (బి.బంగార్‌రావ్) |
| సిపిఐ(యంఎల్) | యంసిపిఐ(యు) | సిపిఐ(యంఎల్) లిబరేషన్ |

| | | | |
|---|---|---|---|
| సం/- | | | |
| (చిట్టిపాటి వెంకటేశ్వర్లు) | (బి.ఎస్. అమర్‌నాథ్) | (పి.వి.సుందరరామరాజు) | (జానకి రాములు) |
| సిపిఐ(యంఎల్) న్యూడెమోక్రసీ | యస్‌యుసిఐ(సి) | ఫార్వర్డ్‌బ్లాక్ | రివల్యూషనరీ సోషలిస్టు పార్టీ |